రాగం: చారుకేశి

తాళం: తిశ్ర ఆది

కన్న విన్న వారెల్ల కాపుసేయరా
ఉన్నతుడవైన నీకీ వొచ్చెములేల

1. దేవతల గాచినట్టి దేవుడ నీకు పశుల
నీవల గాచితివనే హీనమేల
కావించి పాలజలనిధి కాపురముండినట్టి
నీవు పాలదొంగవనే నింద నీకు ఏల

2. కాలమందు బలిదైత్యు కట్టివేసినట్టి నీకు
రోల కట్టువడినట్టి రోత నీకేల
పాలించి లోకాలకెల్ల వొడవైన దేవుడవు
బాలుడవు రేపల్లెలో పారాడనేలయ్య